
మార్కెట్‌లో కూలీలతో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి

రైతు సంక్షేమానికి పాలకవర్గం కృషి

● గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారంలోని పండ్ల మార్కెట్‌ను బుధవారం తెల్లవారు జామున గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి అధికారులతో కలిసి సందర్శించారు. తెల్లవారు జామున 4.30గంటకే చైర్మన్ అధికారులతో కలిసి మార్కెట్‌కు చేరుకున్నారు. ఈసందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి మార్కెట్‌కు వస్తున్న పండ్ల వాహనాలను పరిశీలించారు. అదేవిధంగా చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలను పరిశీలించారు. పండ్ల రైతులు, మార్కెట్ హమాలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమానికి పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. మార్కెట్‌లో రైతులు, ఏజెంట్లు, హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. మార్కెట్‌లో ఎలాంటి అవినీతి అక్రమాలకు తావులేకుండా అధికారులతో కలిసి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సీహెచ్ భాస్కరాచారి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్. శ్రీనివాస్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి : శ్వేతారెడ్డి

సైదాబాద్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఐఎస్‌సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి సూచించారు. బుధవారం సరస్వతీనగర్ కాలనీలో సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. కొందరు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల జరుగుతున్న నిర్మాణ పనుల జాప్యంపై అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. స్పందించని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ శిరీష, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ప్రభాకర్ రెడ్డి, చెన్నారెడ్డి, నర్సింహారెడ్డి, శైలజ, బుస్సా శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అమర్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్కుల నిర్వహణపై దృష్టి సారించాలి : అరుణ


పార్కును పరిశీలిస్తున్న కార్పొరేటర్ అరుణ

సైదాబాద్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): పార్కుల నిర్వహణపై ఉద్యానవన శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి తెలిపారు. బుధవారం బీబ్లాక్‌కాలనీ పార్కును అధికారులతో కలిసి పరిశీలించారు. సిబ్బంది నిర్లక్ష్యంతో పార్కు చిట్టడవిలా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్వరమే పార్కులో చెత్తను ఎత్తివేయాలని సూచించారు. హార్టికల్చర్ ఆఫీసర్ సునంద, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, మహేష్ పాల్గొన్నారు.


పారిశుధ్య సిబ్బందికి చెత్తసేకరణ రిక్షాలు అందజేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలి

వనస్థలిపురం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలోని ప్రతీ కాలనీని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా చేపట్టి స్వచ్ఛ బీఎన్‌రెడ్డినగర్‌కు పాటుపడాలని పారిశుధ్య కార్మికులకు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. జీహెచ్ఎంసీ ద్వారా పంపిణీ చేసిన చెత్తసేకరణ రిక్షాలను బుధవారం డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ సీతారామాంజనేయ కల్యాణ మండపంలో పారిశుధ్య సిబ్బందికి కార్పొరేటర్ అందజేశారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛభారత్-స్వచ్ఛ హైదరాబాద్ లక్ష్యాన్ని నెరవేర్చడంలో కాలనీవాసులు సైతం తమవంతుగా భాగస్వామ్యమవ్వాలన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ డీఈ నీలిమ, ఎస్ఎస్ అజీముద్దీన్, జవాన్ యాదయ్య, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మహేష్‌గౌడ్, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన


సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి

చంపాపేట, సెప్టెంబరు, 10(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ మాధవనగర్‌కాలనీలో జీహెచ్ఎంసీ నిధులు రూ.80లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని కాలనీలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నట్లు అన్నారు. కాలనీలకు రహదారులు ఎంతో ముఖ్యమని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ సురేష్, కాలనీ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, కార్యదర్శి బెనర్జీ, కోశాధికారి మోహన్‌రెడ్డి, కాలనీ ప్రతినిధులు అనసూయ, హనుమంత్‌రెడ్డి, విజయసేనారెడ్డి, మణిపాల్‌రెడ్డి, కోదండం, శంబుప్రసాద్, నాయకులు లింగాల దశరథ్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

శ్మశానవాటికలో సదుపాయాలు కల్పిస్తాం : పవన్

కొత్తపేట, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ శ్మశానవాటికలో సదుపాయాలు కల్పిస్తామని స్థానిక కార్పొరేటర్ పవన్‌కుమార్ అన్నారు. రూ.34లక్షలతో శ్మశానవాటికలో అభివృద్ధి పనులను కార్పొరేటర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్మశానవాటిక ప్రహరీ, నీటి సదుపాయం, ప్రజలు కూర్చునేందుకు వేదిక, స్నానాల గదులు తదితర సదుపాయాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ నవీన్, ఏఈ షరీఫ్, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ ఎల్బీనగర్ కార్యవర్గం

మన్సూరాబాద్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): టీడబ్ల్యూజేఎఫ్ ఎల్బీనగర్ నియోజకవర్గ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నాగోల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.సైదులు, జిల్లా మూడో మహాసభల ఆహ్వానకమిటీ చైర్మన్ సీహెచ్ సురేష్, సహాయ కార్యదర్శి చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా రుద్రాల శ్రీరాములు, ప్రధానకార్యదర్శిగా అయినేని భగవంతురావు, కోశాధికారిగా ఎన్.పర్వతాలు, ఉపాధ్యక్షులుగా రావుల నాగరాజు, రషీద్, డి.మహేష్, సహాయ కార్యదర్శులుగా వెంకట్‌రాములు, సుంకోజు నర్సింహాచారి, కాడిగే శ్రీనివాస్‌నేత, అడ్వైజర్ సెగ్గెం కిరణ్, జిల్లా కమిటీ సభ్యులుగా సానెం శ్రీనివాస్‌గౌడ్, పైళ్ల అశోక్, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పొట్లపల్లి అశోక్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు.


చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి, అరవింద్‌శర్మ, నగేష్, శేఖర్, హరిబాబు


చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, పున్న గణేష్, రవీంద్ర తదితరులు


చింతలకుంటలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం రాష్ట్ర నాయకుడు చెరుపల్లి సీతారాములు, బీఆర్ఎస్ నేత రవికుమార్‌గుప్తా తదితరులు


చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మీరెడ్డి

చాకలి ఐలమ్మకు ఘన నివాళి

ఎల్‌బీనగర్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా టెలిఫోన్‌కాలనీ కమాన్ సమీపంలోని బీజేఆర్‌భవన్ వద్ద గల ఐలమ్మ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే సబితారెడ్డి, బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ శ్రీధర్, ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు నగేష్, మాజీ కౌన్సిలర్ దర్పల్లి అశోక్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.


చింతలకుంట వద్ద గల ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జీహెచ్ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి


చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్


చింతల్‌కుంట వద్ద గల ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నినదిస్తున్న బీజేపీ ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి


ఎల్బీనగర్ చింతలకుంట వద్ద ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.బూర నర్సయ్యగౌడ్, వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి, పున్న గణేష్‌నేత, చిలుక ఉపేందర్‌రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

సీపీఐ సరూర్‌నగర్ కార్యదర్శి బాతరాజు నర్సింహ ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు బొమ్మగాని ప్రభాకర్, మాజీ సర్పంచ్ గోపాల్, మారగోని ప్రవీణ్ ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

మన్సూరాబాద్ : చింతలకుంట వద్ద గల ఐలమ్మ విగ్రహానికి మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్బీనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి, జీహెచ్ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డిలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో..

బీజేపీ ఎల్బీనగర్ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ అసెంబ్లీ కార్యాలయం, చింతలకుంట వద్ద గల ఐలమ్మ చిత్రపటం, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నాగోల్ చౌరస్తాలో..

రజక సంఘం ఆధ్వర్యంలో నాగోల్‌చౌరస్తా వద్ద టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్తా ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

చాదర్‌ఘాట్ : మూసారాంబాగ్ కృష్ణతులసినగర్ కమ్యూనిటీహాల్‌లో కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ భాగ్యనగర్ జిల్లా కార్యదర్శి బొక్క మధుసూదన్‌రెడ్డి, యాదగిరి సురేందర్ పాల్గొన్నారు.

కొత్తపేట : కొత్తపేట మోహన్‌నగర్ చౌరస్తాలో కార్పొరేటర్ పవన్‌కుమార్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ట్రంక్‌లైన్ సమస్యలను పరిష్కరించండి : సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో నెలకొన్న ట్రంక్‌లైన్ సమస్యలను పరిష్కరించాలని మెట్రో వాటర్‌వర్క్స్ అధికారులను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు బోర్డు కార్యాలయంలో బుధవారం ఎండీ అశోక్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మన్సూరాబాద్ హయత్‌నగర్, బీఎన్‌రెడ్డినగర్ డివిజన్లలో ట్రంక్‌లైన్ సమస్యలు ఉన్నాయన్నారు. ప్రధానంగా బీఎన్‌రెడ్డినగర్ సాగర్‌కాంప్లెక్స్ గుండా వచ్చే డ్రైన్‌నీరు గుర్రంగూడలోని ఫారెస్ట్, హరిహరపురం కాలనీలోకి చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. మన్సూరాబాద్ డివిజన్ స్వాతి రెసిడెన్సీ వద్ద మూడు నెలల క్రితం నిలిచిపోయిన ట్రంక్‌లైన్ పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీప్రియకాలనీ, దుర్గానగర్, వెంకటేశ్వరకాలనీ, పీఅండ్‌టీకాలనీ, రాజేశ్వరికాలనీ, మైత్రి విల్లాకు తదితర కాలనీలకు ట్రంక్‌లైన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎండీ అశోక్‌రెడ్డి సాగర్‌కాంప్లెక్స్ నుంచి హరిహరపురంకాలనీ డ్రైనేజీ చాంబర్ వద్ద ట్రంక్‌లైన్ కలిపేందుకు తక్షణమే రూ.17 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా సమస్యలన్నింటికీ త్వరలోనే పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బీఎన్‌రెడ్డినగర్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, యువ నేత జక్కిడి రఘువీర్‌రెడ్డి, హరిహరపురం కాలనీ ప్రధాన కార్యదర్శి నందడి సందీప్‌రెడ్డి, సాగర్ కాంప్లెక్స్ ఫేజ్-1 అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఫేజ్-2 అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, కాలనీవాసులు మహేందర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.


ఎండీ అశోక్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగపర్చుకోవాలి

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్

రంగారెడ్డి జిల్లా కోర్టులు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): జాతీయ న్యాయసేవాధికార సంస్థ, తెలంగాణ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సెప్టెంబరు 13న జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణితో కలిసి ఆయన మాట్లాడారు. సెప్టెంబరు 13న జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను అందరూ సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు. ఇది వరకు కోర్టు ముందుకు రాని కేసులు కానీ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు కానీ పరిష్కరించుకునే వేదికే ఈ లోక్‌అదాలత్ అని ఆయన తెలిపారు. లోక్‌అదాలత్‌లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసు లోక్‌అదాలత్‌కు పంపబడి ఆ తర్వాత పరిష్కరించబడినట్లయితే అప్పటికే కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా తిరిగి చెల్లించబడుతుందన్నారు. ఈ లోక్‌అదాలత్ ద్వారా సమయంతో పాటు డబ్బు వృథా కాకుండా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని ఆయన సూచించారు.


మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి

బీజేపీ 'సేవాపక్షం-2025'ను సక్సెస్ చేద్దాం : వీరేందర్‌గౌడ్

మన్సూరాబాద్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): బీజేపీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 15రోజుల పాటు చేపట్టే 'సేవాపక్షం-2025'ను సక్సెస్ చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సేవాపక్ష్ రాష్ట్ర ఇన్‌చార్జి తూళ్ల వీరేందర్‌గౌడ్ రంగారెడ్డి అర్బన్ జిల్లా నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. నాగోల్‌లోని హోటల్ స్వాగత్‌గ్రాండ్‌లో బుధవారం సేవాపక్షం-2025పై రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యశాలను నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వీరేందర్‌గౌడ్, విశిష్ట అతిథిగా మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ విచ్చేశారు. ఈసందర్భంగా తూళ్ల వీరేందర్‌గౌడ్ మాట్లాడుతూ 17న తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు, విశ్వకర్మ జయంతి ఉత్సవాలు, 25న పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి, అక్టోబరు 2న మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రీ జయంతి ఉత్సవాలు ఉన్నాయన్నారు. విమోచన దినోత్సవానికి కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ జెండా ఆవిష్కరణ చేయనున్నారని, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా 3కే మారథాన్, రక్తదాన శిబిరాలు, స్వచ్ఛభారత్, తల్లిపేరుపై ఓ మొక్క నాటడం, దివ్యాంగులకు, పద్మశ్రీ, పద్మభూషణ్, ఇతర ప్రముఖ అవార్డుల గ్రహీతలకు సన్మానం వంటివి విజయవంతం చేయాలని సూచించారు. బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజలకు నమ్మకం పూర్తిగా పోయిందని, బీఆర్ఎస్ పార్టీ కల్వకుంట్ల ప్రాజెక్టులో మునిగిపోయే నావా అన్నారు. ఇక రాష్ట్ర ప్రజలు నమ్మే ఏకైక పార్టీ బీజేపీయేనని, రానున్న ఎన్నికల్లో ప్రగతిభవన్‌పై బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేసి బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని సూచించారు. సేవాపక్షం కన్వీనర్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యశాలలో బీజే పీ జిల్లా మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, వంగా మధుసూదన్‌రెడ్డి, నాయకులు ప్రధాన కార్యదర్శి బొల్లం యశ్పాల్‌గౌడ్, నందికొండ గీతారెడ్డి, డివిజన్ పార్టీల అధ్యక్షులు హరీష్‌రెడ్డి, శ్రీకాంత్, సేవాపక్ష్ కోకన్వీనర్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వీరేందర్‌గౌడ్


కార్యశాలను ప్రారంభిస్తున్న నర్సయ్యగౌడ్

వయోవృద్ధులకు శాస్త్రీయ సంగీతం పోటీలు

సైదాబాద్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): అక్టోబరు 1న జరుపుకునే అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ సిటిజన్స్ సర్వీసెస్ ట్రస్ట్, వెంకటేశ్వర భక్త సమాజం సంయుక్త ఆధ్వర్యంలో వయోవృద్ధులకు శాస్త్రీయ సంగీత పోటీలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధి ఏ. శేషగిరిరావు తెలిపారు. శాస్త్రీయ, లలిత సంగీతం, జానపద పాటల పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. సైదాబాద్ లక్ష్మీనగర్‌కాలనీ వెంకటేశ్వర భక్తసమాజంలో నిర్వహించే ఈ పోటీల్లో 60సంవత్సరాలు దాటిన వారందరూ పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 20వ తేది లోపల ఫోన్ నెంబర్లు 9396205457, 7702009403లలో సంప్రందించాలని కోరారు. పోటీలకు ఎటువంటి ప్రవేశ రుసుం లేదని, ఉచితంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

పాఠశాలను సందర్శించిన బాలల హక్కుల పరిరక్షణ వేదిక

చంపాపేట, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): చంపాపేటలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ గంజి వేణు ఆధ్వర్యంలో బృందం సభ్యులు బుధవారం సందర్శించారు. పాఠశాలలో ఇటీవల విద్యార్థి అనుమానాస్పదస్థితిలో మృతిచెందిన విషయంపై వారి కుటుంబానికి న్యాయం చేయాలని పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లును వారు కోరారు. విద్యార్థి మృతికి కారణాలు వారు హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు కోరారు. కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక హైదరాబాద్ కార్యదర్శి లక్ష్మీనారాయణ, సభ్యులు కృష్ణగౌడ్, అలివేలు, షేక్ మహ్మద్, సాయిలక్ష్మి, అలివేలు, సంతోషి, షమీమ్ పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనాలు నడపొద్దు


కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ ఎస్‌పీఓ అల్లూరయ్య

కొత్తపేట, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మద్యంమత్తులో వాహనాలు నడపవద్దు ప్రమాదాల బారిన పడవద్దని రాచకొండ ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్(టీటీఐ)ఎస్ఐ ఎస్‌పీఓ అల్లూరయ్య సూచించారు. రాచకొండ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్ వాహనాల తనిఖీల్లో మద్యంతాగి వాహనాలు నడిపి పట్టుబడిన వారిలో 69 మంది మద్యంప్రియులకు 69మంది కుటుంబ సభ్యుల సమక్షంలో బుధవారం టీటీఐ లెక్చర్‌హాల్‌లో 4 విడుతలుగా కౌన్సెలింగ్ నిర్వహించారు. తొలుత సిబ్బంది వారికి మద్యంమత్తులో వాహనాలు నడిపితే చోటుచేసుకున్న ప్రమాదాల క్లిప్పింగ్స్, మద్యంమత్తులో ప్రమాదాలపై ప్రముఖుల సందేశాలు గీతాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలపై బయటకు వెళ్లిన వారందరూ సురక్షితంగా గమ్యాలకు చేరుకోవాలనే డీడీ తనిఖీలు నిర్వహిస్తున్నారని అన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కొత్తపేట: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రాచకొండ ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్(టీటీఐ) ఆర్ఎస్ఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ నర్సింహారావు, ఏఎస్ఐ సోమ్‌నాథ్ సూచించారు. చౌటుప్పల్, లక్కారం, కొత్తగూడ, ఉప్పల్, రామాంతపూర్ ప్రాంతాల్లో 590మంది విద్యార్థులకు, వాహనదారులకు బుధవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించామని వారు తెలిపారు. విద్యాసంస్థలు, ప్రధాన కూడళ్లలో 16 కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

జ్యోతికి ఉత్తమ ఉపాధ్యాయురాలి పురస్కారం

చంపాపేట, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): చంపాపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు బి.జ్యోతి ఉపాధ్యాయ దినోత్సవం-2025ను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, డీఈఓ సుశీందర్‌రావు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయురాలు జ్యోతిని ఘనంగా సన్మానించి మెమెంటోను అందజేశారు. జ్యోతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం పట్ల హెచ్ఎం బసవేశ్వర్, టీచర్లు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో బసునాయక్, పీఆర్టీయూ టీఎస్ మధుసూదన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

రూ.132కోట్లతో నాలుగు ఎస్టీపీలు నిర్మాణం

● నియోజకవర్గంలోని ఉందాసాగర్, రావిర్యాల, మీర్‌పేట్, జిల్లెలగూడ చెరువుల వద్ద స్థలాల ఎంపిక

● జలమండలి అధికారులతో ఎమ్మెల్యే సబితారెడ్డి సమీక్ష

సరూర్‌నగర్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): రూ.131.93కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో నాలుగు మురుగునీటి శుద్ధి కేంద్రాలు(సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు-ఎస్టీపీలు) నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పి.సబితారెడ్డి పేర్కొన్నారు. ఆయా ప్లాంట్ల ఏర్పాటుకు స్థలపరిశీలన సైతం పూర్తయిందని, త్వరలోనే పనులు మొదలు పెట్టిస్తామని ఆమె చెప్పారు. ఎస్టీపీల ఏర్పాటు, నీటిశుద్ధి, ఏయే ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీరు అందులోకి మళ్లించాలి, రోజుకు ఎంత పరిమాణంలో శుద్ధి జరుగుతుంది.. వంటి అంశాలపై బుధవారం జిల్లెలగూడలోని క్యాంపు కార్యాలయంలో జలమండలి అధికారులతో సబితారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని జల్‌పల్లి ఉందాసాగర్, రావిర్యాల చెరువు, మీర్‌పేట్ పెద్దచెరువు, జిల్లెలగూడ చందచెరువు వద్ద ఈ ఎస్టీపీలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ నాలుగు ప్రాజెక్టులు మంజూరు చేస్తూ రూ.131.93కోట్లు కేటాయించిందని ఆమె చెప్పారు. ఆయా ప్రాంతాల్లోని నివాస గృహాలు, అపార్టుమెంట్లు, పరిశ్రమలు, వ్యాపార, వాణిజ్య సంస్థల నుంచి విడుదలయ్యే మురుగునీటిని చెరువుల్లో కలువకుండా ప్రత్యేక పైపులైన్ల ద్వారా ఆయా కేంద్రాలకు మళ్లించడానికి ఏర్పాట్లు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తద్వారా చెరువులు పరిశుభ్రంగా ఉంటాయని, శుద్ధి చేసిన నీటిని తిరిగి చెరువుల్లోకి పంపించడం ద్వారా భూగర్భ జలాలు సైతం పెరుగుతాయని ఆమె చెప్పారు. జలమండలి అధికారులు ఆయా ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించిన విధివిధానాలు పూర్తిచేసి పనులు మొదలుపెట్టడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. జలమండలి సీజీఎం సుజాత, జీఎం సుబ్రహ్మణ్యం, డీజీఎం వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

కేబుల్ ఆపరేటర్ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

సరూర్‌నగర్ : కేబుల్, ఇంటర్‌నెట్ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి పేర్కొన్నారు. మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్లకు చెందిన కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్‌నెట్ ఆపరేటర్లు బుధవారం సబితారెడ్డిని జిల్లెలగూడలోని క్యాంపు కార్యాలయంలో కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల నగరంలో జరిగిన ఓ దురదృష్టకర సంఘటన నేపథ్యంలో ప్రభుత్వం ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుళ్లను తొలగించిందని, దాంతో కేబుల్ టీవీ ప్రసారాలు, ఇంటర్‌నెట్ సేవలకు అంతరాయం ఏర్పడిందని ఎమ్మెల్యేకు వివరించారు. తాము స్వయంగా కేబుళ్లను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవడానికి కూడా ప్రభుత్వం సమయం ఇవ్వలేదని వారు వాపోయారు. కేబుల్ టీవీ నెట్‌వర్క్‌పై, ఇంటర్‌నెట్‌పై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విషయమై సంబంధిత ప్రభుత్వ విభాగాల అధికారులతో మాట్లాడి తగిన న్యాయం జరిగేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కేబుల్ అండ్ ఇంటర్‌నెట్ ఆపరేటర్ల సంఘం ప్రతినిధులు గడ్డమీది లక్ష్మణ్‌ముదిరాజ్, బోయపల్లి శేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, హన్మంతు, సాయినాథ్, చందు, శేఖర్, చారి పాల్గొన్నారు.


జలమండలి అధికారులతో సమీక్ష జరుపుతున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
రాజు : 99854 02786